మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :141 ఎడిటర్: గొడిశాల సోమయ్య గశుక్రవారం 18-10-2024 పేజీలు :4 వెల : 2రూ

# మూసీ ప్రాజెక్ట్ ఆపేస్తాం:



నమస్తే హైదరాబాద్ : మూసీ ప్రాజెక్టుపై విపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టారు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి. ప్రతీదీ రాజకీయం చేస్తే దశాబ్దాల దురవస్థ మారదన్నారు. మూసీ ప్రక్షాళనను వ్యతిరేకిస్తున్న విపక్షపార్టీలకు తెలంగాణ సీఎం సవాల్ విసిరారు. మూడునెలలు వారు మూసీ ఒడ్డున ఉండగలిగితే.. ప్రాజెక్ట్ ఆపేస్తామన్నారు రేవంత్‌రెడ్డి.

మూసీ సుందరీకరణ కాదు.. పునరుజ్జీవ కార్యక్రమమన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. కాలుష్యం నుంచి విముక్తికోసం చేపట్టిన కార్యక్రమాన్ని ఆహ్వానించాల్సింది పోయి తప్పుడు ప్రచారం చేయడం దారుణమన్నారు.,మూసీ నిర్వాసితుల స్థితిగతులు, వారి కుటుంబాలపై పూర్తిస్థాయి అధ్యయనం తర్వాతే పునరావాసం కల్పించామన్నారు రేవంత్‌రెడ్డి. అధికారులు దగ్గరుండి అన్నీ చూసుకున్నారన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో నిర్వాసితులకు ఎప్పుడైనా న్యాయం చేశారా అని ప్రశ్నించారు రేవంత్‌రెడ్డి. సెక్యూరిటీ లేకుండా ఎక్కడికి రావడానికైనా తాను సిద్ధమన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. బీఆర్‌ఎస్ అగ్రనేతలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనే రచ్చబండ పెట్టి ప్రజలతో అన్ని విషయాలూ చర్చిద్దామన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో తీసుకున్న నిర్ణయాలను తమపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు రేవంత్‌రెడ్డి. దామగుండంలో రాడార్ కేంద్రంపై వస్తున్న విమర్శలపై సీఎం స్పందించారు. దేశభద్రతకు సంబంధించిన విషయాలను కూడా రాజకీయం చేయడం దారుణమన్నారు. ఎవరు సమస్యలు చెప్పుకునేందుకు వచ్చినా వినడం విపక్షపార్టీల బాధ్యతన్నారు రేవంత్‌రెడ్డి. అలాంటి విన్నపాలను తమ దృష్టికి తెస్తే ప్రభుత్వపరంగా స్పందిస్తామన్నారు సీఎం.

# ప్రపంచవ్యాప్తంగా వ్యాక్సిన్ డోస్‌ల తయారీ 50% భారత్‌లోనే:

నమస్తే హైదరాబాద్ : భారతదేశంలో వ్యాక్సిన్ తయారీ రంగంలో అగ్రగామిగా నిలిచింది. అనేక రకాల సాంప్రదాయిక వ్యాక్సిన్‌ల ఉత్పత్తికి కేంద్రీకృతమై ఉంది. స్వయం సమృద్ధితో పాటు నికర ఎగుమతిదారుగా, వివిధ దేశాలకు వ్యాక్సిన్‌లను సరఫరా చేయడంలో ప్రపంచ అగ్రగామిగా మారింది. సాంకేతికంగా మరింత అధునాతన తయారీ ప్రక్రియలను అనుసరించే ఇతర సురక్షితమైన, సమర్థవంతమైన వ్యాక్సిన్‌లు మార్కెట్లో అందుబాటులోకి వచ్చాయి. వాటి పెరుగుదల భారత దేశాన్ని ఎగుమతిపై ఆధారపడేలా చేసింది. 2000వ దశకం ద్వితీయార్థంలో ప్రభుత్వ రంగ తయారీ సామర్థ్యం తక్కువగా ఉన్నప్పుడు, దిగుమతి చేసుకున్న వ్యాక్సిన్‌లకు భారతదేశం పెద్ద మార్కెట్‌గా మారింది. ఇటీవలి వరకు ఎగుమతి ప్రతికూలంగా ప్రభావితమైంది. అంటు వ్యాధుల వల్ల సంభవించే మరణాలు, అనారోగ్యాలను తగ్గించడంలో టీకాలు క్రియాశీలకంగా మారాయి. ఇందుకోసం వినియోగించే వ్యాక్సిన్స్ అత్యంత ఖర్చుతో కూడుకున్నవి. ప్రపంచవ్యాప్తంగా వ్యాధుల నుండి ఏటా దాదాపు 6 మిలియన్ల మరణాలను టీకాలు నిరోధిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా టీకాలకు బాగా డిమాండ్ పెరిగింది.




మరీ ముఖ్యంగా కరోనా తర్వాత వ్యాక్సిన్ల ప్రాముఖ్యత మరింత పెరిగింది. కంటికి కనిపించని కరోనా భూతం సృష్టిస్తున్న సమస్యలు అన్ని ఇన్నీ కావు. పిట్టల్లా ప్రాణాలు కబళించిన ఆ మహమ్మారికి విరుగుడుగా టీకాలు అందుబాటులోకి వచ్చాయి. కరోనా కలిగించిన సమస్య నుంచి రక్షించడంలో ప్రపంచానికి అత్యధిక టీకాలు అందించిన ఘనత భారత దేశానిదే. వ్యాక్సినేషన్‌లో భారత్ అరుదైన రికార్డును సొంతం చేసుకుంది.

2లో

# ఈసారి టార్గెట్ అదే..!



నమస్తే హైదరాబాద్ : ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మరో భారీ ఉద్యమానికి సిద్ధమయ్యారు. సుమారు 30 ఏళ్లుగా ఎన్నో పోరాటాలు, ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళనలు, ముట్టడిలు, నిరసలు, ర్యాలీలు, నిరాహార దీక్షలు చేస్తూ.. అరెస్టులు, లాఠీఛార్జీలకు ఓర్చుకుని చివరికి మందకృష్ణ తన లక్ష్యమైన ఎస్సీ వర్గీకరణను ఎట్టకేలకు సాధించారు. ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వగా.. దాన్ని రాష్ట్రాల్లో అమలు చేయటంలేదని మందకృష్ణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే.. మాదిగలను నమ్మించి నమ్మక ద్రోహానికి పాల్పడ్డ తెలంగాణ రేవంత్ రెడ్డి సర్కార్ మీద మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని.. మందకృష్ణ పిలుపునిచ్చారు. ఇదే అంశంపై హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మాట్లాడిన మందకృష్ణ.. కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలోనే ఎస్సీ వర్గీకరణను అమలు చేసే తొలిరాష్ట్రం తెలంగాణే అని.. ఈ ఏడాది ఆగస్టు 1వ తేదీన నిండు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేసిన మందకృష్ణ.. ఆ మాటను ఏమాత్రం నిలబెట్టుకోలేదని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎస్సీ రిజర్వేషన్ల అమలులో పంజాబ్, తమిళనాడు రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని మందకృష్ణ వివరించారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలకు ఏమాత్రం విలువ లేకుండా పోయిందని మందకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి మాటలు.. తేనే పూసిన కత్తిలా ఉంటాయన్నారు. ప్రజలను నమ్మించడంలో రేవంత్ రెడ్డి ఘనుడని.. మోసం చేయడంలో అంతకంటే ఘనుడని వివరించారు. మాదిగల పట్ల ఆయన మాటలు తేనే పూసినట్టుగా ఉంటాయన్నారు. కానీ అవి తమకు ఎంతమాత్రం తీపిని అందించవని.. చేదు, మోసంగానే ఉంటాయని మందకృష్ణ చెప్పుకొచ్చారు.

# జనంలోకి మాజీ సీఎం రాక అప్పుడేనా..?




నమస్తే హైదరాబాద్ : కేసీఆర్ రాజకీయ వ్యూహాల్లో మౌనానిది కీలక పాత్ర. ఆయన కీలకమైన విషయాల్లో మౌనంగా ఉంటారు. సరైన సమయం చూసి ఎంటర్ అవుతారు. మరి ఇన్ని ఇష్యూస్ ఉన్నా కేసీఆర్ రియాక్ట్ కాకపోవడానికి కారణం ఏంటి..? అధికార పార్టీకి టైమ్ ఇస్తున్నారా..? సమయం కోసం ఎదురు చూస్తున్నారా..? అన్న చర్చ తెలంగాణ వ్యాప్తంగా సాగుతోంది.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్లమెంట్ ఎన్నికల ప్రచారం మినహా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎప్పుడూ బయటకు రాలేదు. మధ్యలో ఒక్కసారి మాత్రం తెలంగాణ భవన్ లో సమావేశం ఏర్పాటు చేసి శాసనమండలి నేతగా మధుసూదనాచారిని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఇక ప్రజా సమస్యల విషయంలో, ప్రభుత్వం వ్యతిరేకతపై, ఇప్పటివరకు ఈ తెలంగాణలో హాట్ హాట్ గా ఉన్న హైడ్రా, మూసి పరివాహక బాధితులు, రైతులు, రుణమాఫీ ఇలా ఏ అంశం లోను కనీసం ప్రెస్ నోట్ కూడా విడుదల చేయలేదు.

2లో

# ట్రాఫిక్ విభాగంతో హైడ్రా దోస్తీ..



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి గురువారం నగర ట్రాఫిక్ అదనపు కమిషనర్ కార్యాలయంలో నగర ట్రాఫిక్ అదనపు కమిషనర్ విశ్వప్రసాద్, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ట్రాఫిక్ విభాగానికి చెందిన డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లతో సంయుక్తంగా సమీక్ష నిర్వహించారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలపై ట్రాఫిక్ విభాగంతో కలసి పని చేయాలని హైడ్రా నిర్ణయం తీసుకుంది. హైడ్రాకు చెందిన డీఆర్‌ఎఫ్ బృందాలకు ట్రాఫిక్ నియంత్రణపై శిక్షణ ఇప్పించాలని నిర్ణయం తీసుకున్నారు. భారీ వర్షాలు, ప్రకృతి వైపరీత్యాలు లేని సమయంలో ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ పోలీసులతో కలసి హైడ్రా డీఆర్‌ఎఫ్ బృందం కలిసి పని చేసేలా ఏర్పాట్లు చేయాలని వారు సమావేశంలో చర్చించారు.రెండు విభాగాలు కలసి పని చేయాలని, ముఖ్యమైన సమయాల్లో హైడ్రా డీఆర్ ఎఫ్ సిబ్బంది కూడా రంగంలోకి దించి ట్రాఫిక్‌ను క్లియర్ చేసే విధంగా తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. వర్షం పడినప్పుడు వరద నీరు (వాటర్ లాగింగ్) చేరే ప్రాంతాల్లో తక్షణ చర్యలు చేపట్టి నీటిని తొలగించేందుకు డీఆర్‌ఎఫ్ బృందాలతో ట్రాఫిక్ పోలీసులు కలిసి పని చేస్తాయని అధికారులు తెలిపారు. వెంటనే నీరు తొలిగించేలా హార్సు పవర్ ఎక్కువ ఉన్న మోటర్ల వినియోగంచనున్నట్లు వెల్లడించారు. ఆ నీటిని ఎక్కడకు తోడాలనేదానిపై చర్చ జరిగినట్లు చెప్పారు. శాశ్వత పరిష్కారానికి క్షేత్ర స్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై దృష్టి పెట్టినట్లు, వరద కాలువలు, పైపుల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించడం, కొత్త లైన్లను వేసి వరదకు శాశ్వత పరిష్కారం చూపడం వంటివి చేస్తామని వారు తెలిపారు.

# మంత్రి కొండా సురేఖపై భగ్గుమంటున్న వరంగల్ ఎమ్మెల్యేలు..



నమస్తే హైదరాబాద్ : ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బీసీ సామాజిక వర్గం చెందిన మంత్రి కొండా సురేఖ ఎపిసోడ్ పొలిటికల్ సర్క్యూట్స్ లో హాట్ టాపిక్‌గా మారింది. బీఆర్ఎస్ సోషల్ మీడియాలో తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి ట్రోల్ చేశారని, దాని వెనక ఆ పార్టీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఉన్నారంటూ.. ఆరోపిస్తూ చేసిన వ్యాఖ్యలతో పొలిటికల్ కాంట్రవర్సీ అయింది. సినిమా సెలబ్రిటీలతో కేటీఆర్‌కు లింక్స్ అంటూ చేసిన కామెంట్స్ సంచలనం రేపాయి అప్పటి నుండి కొండా సురేఖ వార్తల్లో ఉంటున్నారు.సినీ నటులు నాగార్జునకు చెందిన %చీ% కన్వెన్షన్ కూల్చివేత నుండి మొదలైన మంత్రి కొండా సురేఖ కాంట్రవర్సీ.. ప్రస్తుతం సొంత జిల్లాలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఫ్లెక్సీ వివాదంతో ప్రత్యక్ష ఫిర్యాదుల దాకా వెళ్లింది. ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. తమ తమ నియోజిక వర్గాల్లో జరిగే వ్యవహారాల్లో ఉద్దేశపూర్వకంగా కలగచేసుకుని తమకు స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారని పలువు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్టీకి ఫిర్యాదు చేయడంతో రాజకీయంగా చర్చకు దారితీస్తోంది. ఫిర్యాదు చేసినవారిలో స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య ఉన్నట్లు తెలిస్తోంది. ప్రొటోకాల్ ప్రభుత్వ కార్యకలాపాలు వ్యక్తిగత వ్యవహారాల్లో మంత్రి కొండా సురేఖ జోక్యం చేసుకోవడం నచ్చడం లేదని సదరు నాయకులు ఆరోపిస్తున్నారు.ఏఐసీసీ తెలంగాణ చీఫ్‌తోపాటు టీపీసీసీకి ఫిర్యాదు చేయడమే కాకుండా ఢిల్లీ హై కమాండ్ వరకు కొండా సురేఖ వివాదం వెళ్లిందంటూ ప్రచారం సాగుతోంది. మంత్రి కొండా సురేఖ విషయం లో మాట్లాడాలంటూ ఏఐసీసీ కార్యదర్శి %ఖజ% వేణుగోపాల్ అపాయింట్‌మెంట్ వరంగల్ ఎమ్మెల్యేలు కోరినట్లు తెలుస్తోంది. అయితే, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీప్‌దాసు మున్షీ.. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ హామీతో ఎమ్మెల్యేలు ఢిల్లీ టూర్ ప్రస్తుతం వాయిదా వేసుకున్నట్లు సమాచారం. సమస్య పరిష్కారం చేస్తాం.. పరిష్కారం కాకపోతే అప్పుడు ఢిల్లీకి వెళ్ళండి అని సర్దిచెప్పడంతో ఢిల్లీ వెళ్లడం వాయిదా వేసుకున్నట్లు తెలిసింది. మరో వైపు బీసీ మహిళా నేతగా మంత్రిగా ఉన్న తనను కావాలనే బద్నాం చేస్తున్నారని కొండా సురేఖ ఆరోపిస్తున్నారు. కేటీఆర్ తనపై విషప్రచారం చేసిన సమయంలో తాను చేసిన కామెంట్స్ పై సైతం కుట్రలో భాగంగానే రాద్ధాంతం చేశారని విమర్శిస్తున్నారు. మరి.. కొండా సురేఖ ఎపిసోడ్‌కు తెలంగాణ కాంగ్రెస్ ఎలా ఫుల్‌స్టాప్ పెడుతుందో చూడాలి..!

# ప్రపంచవ్యాప్తంగా వ్యాక్సిన్ డోస్‌ల తయారీ 50% భారత్‌లోనే:

గ్లోబల్ హెల్త్‌కేర్ ల్యాండ్‌స్కేప్‌లో భారతదేశం చాలా కాలంగా కీలక పాత్రను పోషిస్తోంది. ఇటీవలి పరిణామాలు "ప్రపంచ ఫార్మసీ"గా దేశ ఖ్యాతిని విజయవంతంగా నిలుపుకున్నాయి. ఫార్మాస్యూటికల్స్, హెల్త్‌కేర్ రంగాలలో దేశం ముఖ్య పాత్రను పోషిస్తోంది. గత ఏడాది కాలంలోనే ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది బిలియన్ల వ్యాక్సిన్ డోస్‌లను తయారు చేసి పంపిణీ చేసింది భారత్. వాటిలో సగం భారత్‌లోనే తయారయ్యాయని కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి పుణ్య సలీల శ్రీవాస్తవ తెలిపారు. తాజాగా యుఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరమ్ నిర్వహించిన వార్షిక ఇండియా లీడర్‌షిప్ సమ్మిట్ 2024 లో ఆమె ప్రసంగించారు. భారతదేశం ఫార్మాస్యూటికల్స్‌లో గ్లోబల్ లీడర్‌గా అవతరించిందని, మూడవ అతిపెద్ద ఉత్పత్తిదారుగా, జనరిక్ ఔషధాల కీలక సరఫరాదారుగా ఉందని పుణ్య స్పష్టం చేశారు.

భారతదేశం ఫార్మాస్యూటికల్స్‌లో గ్లోబల్ లీడర్‌గా అవతరించిందని, మూడవ అతిపెద్ద ఉత్పత్తిదారుగా, జనరిక్ ఔషధాల యొక్క కీలక సరఫరాదారుగా ఉందని పుణ్య చెప్పారు. ఫార్మా రంగం విజయం ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలకు గణనీయమైన పొదుపును పెంచింది. ఇందులో %ఖూ% ఆరోగ్య సంరక్షణ వ్యవస్థకు చెప్పుకోదగ్గ సహకారం కూడా ఉందన్నారు. టీకా ఉత్పత్తిలో భారతదేశ వాటాను మాత్రమే కాకుండా, సరసమైన మందుల కీలక సందర్భంలో, ప్రపంచ ఆరోగ్య సంరక్షణను అభివృద్ధి చేయడంలో భారతదేశం పాత్రను కీలకమైందని పుణ్య పేర్కొన్నారు.

కేవలం ఒక్క సంవత్సరంలోనే నాలుగు బిలియన్ల వ్యాక్సిన్ డోస్‌లను తయారు చేసి పంపిణీ చేయగల భారతదేశ సామర్థ్యం చిన్నదేమీ కాదు. ఈ సాఫల్యం భారతదేశ పారిశ్రామిక సామర్థ్యాన్ని, రవాణా సామర్థ్యాన్ని ప్రదర్శిస్తోంది. ముఖ్యంగా %జూఎ×ణ%-19 మహమ్మారి, ఇతర ప్రజారోగ్య సవాళ్ల నేపథ్యంలో. వ్యాక్సిన్‌ల వేగవంతమైన ఉత్పత్తి చేసి ప్రపంచానికి అందించిన ఘటన భారత్‌ది.

చారిత్రాత్మకంగా, భారతదేశ ఔషధ పరిశ్రమ జనరిక్ ఔషధాలను ఉత్పత్తి చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తోంది. యునైటెడ్ స్టేట్స్ వెలుపల అత్యధిక సంఖ్యలో %ఖూ ఖీణూ%-ఆమోదించిన ఫార్మాస్యూటికల్ ప్లాంట్‌లతో, భారతదేశం ప్రపంచ సరఫరాలో విశ్వసనీయ భాగస్వామి. ప్రపంచ ఆరోగ్య సంరక్షణ ప్రదాతగా దాని పాత్రను మరింత ధృవీకరిస్తూ ప్రపంచానికి వ్యాక్సిన్‌లు అవసరమైనప్పుడు సమర్థవంతంగా స్పందించడానికి ఈ బలమైన పునాది భారతదేశం. ఇక పరిమిత ఆరోగ్య సంరక్షణ బడ్జెట్‌లతో అభివృద్ధి చెందుతున్న దేశాల కోసం, భారతదేశం జెనరిక్ మందులు ఖరీదైన బ్రాండెడ్ ఔషధాలకు ప్రాణాలను రక్షించే ప్రత్యామ్నాయాలను అందిస్తాయి. తక్కువ ఖర్చుతో కూడిన పరిష్కారాలను ఉత్పత్తి చేయడం ద్వారా, అవసరమైన ఔషధాలను కొనుగోలు చేయలేని మిలియన్ల మంది ప్రజలకు అందుబాటులో ఉండేలా భారతదేశం మెడిసిన్ ప్రాణదాతగా నిలుస్తున్నాయి. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సంరక్షణను అందించడానికి ప్రపంచ ప్రయత్నంలో ఈ సహకారం ముఖ్యమైన అంశం. అలాగే ఆరోగ్య సంరక్షణలో భారతదేశం-యుఎస్ భాగస్వామ్యం ఉమ్మడి ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడానికి సహకార ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు పుణ్య పేర్కొన్నారు.

# జనంలోకి మాజీ సీఎం రాక అప్పుడేనా..?

తెలంగాణలో ఎంత రచ్చ జరుగుతున్న ఆయన మాత్రం ఫామ్ హౌస్ కే పరిమితవయ్యారు. ఇందుకు కారణం కొత్తగా ఏర్పాట ప్రభుత్వానికి కనీసం ఏడాదైనా సమయం ఇవ్వాలని ఆయనే మొదట్లోనే చెప్పారు. పార్టీ నేతలు కూడా కేసీఆర్ బయటకు రావాలని ప్రజల తరపున నిలబడాలని ప్రజలు కోరుకుంటున్నా ఆయన మాత్రం ప్రభుత్వం హనీమూన్ పీరియడ్ అయిపోయిన తర్వాతే ఆయన మాట్లాడతారు అంటూ చెప్పుకొచ్చారు.గత ఏడాది డిసెంబర్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. ఈ డిసెంబర్ తో ప్రభుత్వానికి వన్ ఇయర్ కంప్లీట్ అవుతుంది. దీంతో కెసిఆర్ ప్రజలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లుగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇందుకోసం ఏర్పాట్లు కూడా చేస్తున్నాయి. ఇప్పటికే పార్టీ చేపడుతున్న కార్యకలాపాల్లో కేసీఆర్ బ్యాక్ గ్రౌండ్ లో విహాత్మకంగా వ్యవహరిస్తున్న%ౌ% ఇకపై ఫ్రంట్ రోలో నిలబడబోతున్నారని పార్టీ నేతలు చెప్తున్నారు. రైతుల సమస్యల నుంచి గ్రేటర్ హైదరాబాద్లో హైడ్రా కూల్చివేతల వారికి ప్రతి అంశంపై కేసీఆర్ డిసెంబర్ లో స్పందించబోతున్నారు. కేవలం ప్రెస్ మీట్ కె పరిమితం కాకుండా ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాల్లోనూ పాల్గొననున్నారు.

జిల్లా యాత్రలు కూడా చేయబోతున్నట్లు సమాచారం. డిసెంబర్లో కేసిఆర్ పూర్తి రాష్ట్రస్థాయి కమిటీతోపాటు, జిల్లా మండల కేంద్రాల్లోనూ పార్టీ కమిటీలను నియమిస్తారు. అనేక ఆందోళన కార్యక్రమాలకు రూపకల్పన చేసి ఆయనే స్వయంగా పాల్గొనబోతున్నారు. ఒక ఏడాది కాలంగా కేసిఆర్ స్పీచ్ లను మిస్ అయిన తెలంగాణ ప్రజలకు ఇక డిసెంబర్‌లో ఫుల్ మీల్స్ ఉండబోతున్నట్లు తెలుస్తోంది.

# లయన్స్ కిచెన్ ని ప్రారంభించిన మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



కాజిపేట్ అక్టోబర్ 17 (నమస్తే హైదరాబాద్ )హన్మకొండ జిల్లా కాజీపేట బాపూజీనగర్ పరిధిలో పర్స అనిత-వేణు దంపతులు నూతనంగా ఏర్పాటు చేసిన లయన్స్ కిచెన్ హోటల్ ను ప్రారంభించిన మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ...పర్స అనిత-వేణు దంపతులు ఎంతో ఉన్నత చదువులు చదివి కూడా స్వయం కృషితో ఎదగాలని, హోటల్ ప్రారంభించడం అలాగే వారు మరో నలుగురికీ ప్రత్యేక్షంగా ఉపాధి అవకాశాలను కల్పించినారు అని ఆయన అన్నారు యువత అందరు కూడా ప్రభుత్వ ఉద్యోగం కొరకు చూడకుండా అనిత వేణు లను ఆదర్శంగా తీసుకోవాలని వారి ల స్వయం కృషితో కష్టాని నమ్ముకొని ఎదగాలని, దినదిన అభివృద్ధి చెందాలని యువతకు సందేశం ఇచ్చారు అనంతరం హోటల్ యజమాని అనిత వేణు దంపతులు వినయ్ భాస్కర్ సన్మానం చేశారు

# రైతులకు పెద్దపీట వేసిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ )దేవరుప్పుల మండలంలో రామరాజు పల్లి గ్రామంలో ఐకెపి సెంటర్ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులను సూచించారు. సన్న వడ్లకు మార్కెట్ ధర తో పాటు 500 రూపాయలు బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతును రారాజు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. పేద ప్రజల కోసమే ప్రభుత్వం అన్ని విధాలుగా నిలబడుతుందని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలాంటి సమస్యలు వచ్చినా అవకతవకాలు జరిగిన వెంటనే నా దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే ఝాన్సీ రెడ్డి తెలిపారు.



ఈ కార్యక్రమంలో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు,

# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామేల్



నాగారం, నమస్తే హైదరాబాద్ :(అక్టోబర్ 17) మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బంది పడకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ ప్రభుత్వం ఇస్తుందని,జనవరి ఒకటో తారీకు నుండి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం సరఫరా చేయనున్నట్లు తెలియజేశారు. ఏసంగి నుండి సన్న వడ్లు పండించాలని రైతులకు సూచించారు. మీరు నన్ను గెలిపించారు నేను మిమ్ములను గెలిపించాల్సిన బాధ్యత నా మీద ఉంది కనుక ఎల్లవేళలా మీకు తోడుగా ఉంటానని,తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఏపీడి ఆవుల సురేష్ డిపిఎం ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు డిసిసిబి ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ చైర్మన్ బీరవోలు సోమిరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యలమకంటి సోమయ్య కడియం పరమేశ్వర్ పానుగంటి నరసింహారెడ్డి ఐ ఎన్ టి ఏ సి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ బండగోర్ల జనార్ధన్ బోయిని లింగమల్లు పాశం యాదవ రెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి వెంకట బిక్షం పానుగంటి నరసింహారెడ్డి ఇన్చార్జి ఎంపీడీవో మారయ్య డిప్యూటీ తాసిల్దార్ షాహిని బేగం ఏవో కృష్ణకాంత్ ఏపిఎం శోభారాణి సిసి రామయ్య వివో ఏ రేణుక నిర్వాహకులు బొజ్జ వెంకటమ్మ నర్సింగ భాగ్యమ్మ గుండు రమణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయునికి గ్రామస్తులు ఘన సన్మానం

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్17: తుంగతుర్తి మండలం గుడి తండ పరిధిలోని రాజా తండ గ్రామ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించి బదిలి పై తాళ్ల సింగారం గ్రామానికి వెళ్తున్న గోసుల వెంకన్న ను గ్రామస్తులు అంగన్వాడి టీచర్లు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు జైపాల్ నాయక్ మాట్లాడుతూ..గ్రామంలో గత 2 సంవత్సరాలు వెంకన్న సార్ ఉపాధ్యాయ వృత్తి చేస్తూ పిల్లలకు విద్యాబోధనతో పాటు గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రత, గ్రామంలో ఐకమత్యంగా ఉండి గ్రామాన్ని ఎలా అభివృద్ధి చేసుకోవాలో బోధించే వాడని అన్నారు.



అనంతరం గ్రామస్తులు,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రజిత,ఆరోగ్య ఫౌండేషన్ తుంగతుర్తి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వీరా నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు లాలు నాయక్, రవి, పార్వతి, బిచ్చా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ దళిత సంఘాల జేఏసీ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులుగా చిప్పలపెళ్ళి ఉపేందర్



నాగారం,నమస్తే హైదరాబాద్ :(అక్టోబర్ 17) తెలంగాణ దళిత సంఘాల జేఏసీ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులుగా, సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జిగా చిప్పలపల్లి ఉపేందర్ ని నియమిస్తూ గురువారం తెలంగాణ దళిత సంఘాల జేఏసీ చైర్మన్ ఈదుల పరుశరాం నియామక పత్రం అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ దళిత సంఘాల ఉద్యమ నాయకుడు చిప్పలపల్లి ఉపేందర్ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించాడని దళిత సంఘాల హక్కుల కొరకు గత ప్రభుత్వం లో దళిత సంఘాల సమస్యల పరిష్కారం కొరకు ఎన్నో ఉద్యమాలు చేపట్టారని, దళితుల హక్కులను పరిష్కరించడంలో తను కీలక పాత్ర పోషించాడని అన్నారు. దళితులపై కొన్ని ప్రాంతాలలో అగ్రవర్ణ కులాలు పెత్తనాలు చెలాయిస్తూ దళితులచే వెట్టిచాకిరి చేయిస్తూ శ్రమదోపిడి చేస్తున్న క్రమంలో దళితులను సమీకరించి దోపిడీ విధానాన్ని తెలియజేసి దళితులను ఐక్య%శీ% చేసిన ఉద్యమకారుడని కొనియాడారు. చిప్పలపెల్లి ఉపేందర్ ఉద్యమ చరిత్రను గుర్తించి సూర్యాపేట నియోజకవర్గం బాధ్యతలను కూడా అప్పగించామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిప్పలపల్లి ఉపేందర్ మాట్లాడుతూ నాకు ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర తెలంగాణ దళిత సంఘాల జేఏసీ చైర్మన్ ఈదుల పరశురాంకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బహుజన సమితి అధ్యక్షులు పడిశాల పరమేష,విక్రమ్,దేవరకొండ ముత్యాలు.చిప్పలపెళ్ళి నర్సయ్య,(పులి)ప్రభాకర్,మహేందర్,మధు, చిప్పలపెల్లి శివ,తదితరులు పాల్గొన్నారు.

# నారపల్లిలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారుల పర్యటన

పోచారం అక్టోబర్ 17 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లిలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు పర్యటించి నారపల్లి పెద్ద చెరువు లో వాటర్ శాంపిల్లాను తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కండల్ రెడ్డి మాట్లాడుతూ గత మాసంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డికి, నారపల్లి , పోచారం , అన్నోజిగూడ పరిసర గ్రామాలకు చెంగిచెర్ల కబేల నుండి వ్యర్థాలను విడిచి పెట్టడం వల్ల భూగర్భ జలాలు కలుషితం అవ్వడమేకాకుండా ప్రజలకు పెద్ద ఎత్తున దుర్వాసన వస్తుందని, అలాగే శ్వాసకోశ వ్యాధులు కూడా వ్యాప్తి చెందుతున్నాయని వినతి పత్రం అందజేశమని, ఈరోజు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు వాటర్ శాంపిలను తీసుకున్నారని తెలిపారు.



ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్, కమీషనర్ వీరా రెడ్డి, అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ సైంటిస్ట్ మహేష్,కౌన్సిలర్ సుర్వీ రవీందర్ గౌడ్, కొ ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ,నాయకులు సురివి శ్రీనివాస్ గౌడ్, అబ్బావతి నీ నరసింహ, మోటుపల్లి శ్రీనివాస్, అఖిటి బల్ రెడ్డి,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాగారం మండలం ఇంచార్జి ఎంపీడీవో గా కే.మారయ్య



నాగారం,నమస్తే హైదరాబాద్ :(అక్టోబర్ 17) నాగారం మండలం ఇన్చార్జ్ ఎంపీడీవోగా కే మారయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇంచార్జ్ ఎంపీడీవో గా పనిచేసిన దారా శ్రీనివాస్ బదిలీపై మునగాలకు వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవో కె.మారయ్య మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కార్యాలయ సిబ్బంది నూతన ఎంపీడీవోను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# సమాజంలో.కవులు, కళా కారుల పాత్ర కీలకం: శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్

## శేరిలింగంపల్లి సాహితీ సాంస్కృతిక కళా సేవా సమితి ఆధ్వర్యంలో అలరించిన కవి సమ్మేళనం, ఇష్టాగోష్టి

నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) :సమాజాన్ని చైతన్యవంతంగా తీర్చిదిద్ది,ప్రజలను విజ్ఞానవంతులుగా చేసేందుకు కవులు, కళాకారుల పాత్ర కీలకమైనదని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని నల్లగండ్ల హుడా కాంప్లెక్స్ లో శేరిలింగంపల్లి సాహితీ , సాంస్కృతిక కళా సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం కవి సమ్మేళనం, కవుల ఇష్టా గోష్టి కార్యక్రమం జరిగింది.. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సమాజంలో ప్రజలను అన్ని రంగాల్లోనూ చైతన్యవంతం చేసేందుకు కవులు కళాకారులు రచయితలు ప్రముఖ పాత్ర వహించడం జరుగుతుందన్నారు. సమాజంలో జరుగుతున్న అవినీతి,అన్యాయాలను ప్రశ్నించడం,ఉద్యమించటం కవులు, కళాకారుల పోరాట స్ఫూర్తికి నిదర్శనమన్నారు. ఎందరో కవుల స్ఫూర్తితో ప్రపంచం సంస్కరించబడుతూ ముందుకు సాగుతుందని ఆయన వెల్లడించారు. అనంతరం శేరిలింగంపల్లి సాహితీ సాంస్కృతిక కళా సేవా సమితి గౌరవ అధ్యక్షురాలు ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి సభాధ్యక్షులుగా వ్యవహరించగా అధ్యక్షులు మోటూరి నారాయణరావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవీంద్ర బాబు అరవా ఆధ్వర్యంలో కవుల ఇష్టాగోష్టి కార్యక్రమం జరిగింది..ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గనుల శాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ వి.డి.రాజగోపాల్ , ప్రముఖ పారిశ్రామికవేత్త వినోద్



గౌడ్,ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తాడిబోయిన రామస్వామి యాదవ్ ప్రభృతులు హాజరై శేరిలింగంపల్లి సాహితీ సాంస్కృతిక కళా సేవా సమితి భవిష్యత్తు కార్యాచరణ, సాహిత్య, సాంస్కృతిక కళా వికాసం, అభ్యున్నతి అనే అంశంపై డాక్టర్ గోగు వెంకటేశ్వర్లు,,భమిడిపాటి వెంకటేశ్వరరావు,,డాక్టర్ దూత రామకోటేశ్వరరావు,, సుమ చంద్ర ,డి. వి.ఆర్. మూర్తి,సిహెచ్. రంగనాయకమ్మ, కొలచన విజయభారతి,కందే సుప్రియ,సత్యవీణ మొంద్రేటి,మోదేపల్లి శీనమ్మ,ఉషారాణి,కవి మొగలిమాల,గుండ్ల నారాయణ, కందూరు చంద్రప్రకాష్ గుప్త పలువురు కవులు, కళాకారులు తమ సలహాలు,సూచనలను అందించారు. సంస్థ ఉపాధ్యక్షులు జేవి కుమార్ వందన సమర్పణ చేశారు.ప్రముఖ కవి దూత రామ కోటేశ్వరరావు రచించిన సభకు నమస్కారం పుస్తకాన్ని అతిధులు ఆవిష్కరించారు.అనంతరం కవి సమ్మేళనం, ఇష్టాగోష్టి కార్యక్రమంలో పాల్గొన్న కవులను శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలువురు కవులు, కళాకారులు రచయితలు పాల్గొన్నారు.

# సమాచార హక్కుచట్టం పరిరక్షణ కమిటీ మండల అధ్యక్షులుగా నల్ల విక్రమ్ కుమార్.

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ దేవరుప్పుల మండల అధ్యక్షుడిగా నల్ల విక్రమ్ కుమార్ ను నియమించినట్లు కమిటీ జిల్లా అధ్యక్షుడు గోపాల్ దాస్ ఉపేందర్ గురువారం పత్రిక ప్రకటనలో తెలిపారు. దేవరుప్పుల మండలం ధర్మ గడ్డ తండా గ్రామానికి చెందిన నల్ల విక్రమ్ కుమార్ స్వచ్ఛందంగా సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చేస్తున్న కృషిని గుర్తించి. దేవరుప్పుల మండల అధ్యక్షులుగా నియమించినట్లు ఉపేందర్ తెలిపారు. ఈ సందర్భంగా నల్ల విక్రమ్



కుమార్ మాట్లాడుతూ ప్రజలకు సమాచార హక్కు చట్టంపై అవగాన కలిగించేందుకు కృషి చేస్తానన్నారు. తమ నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు ఉపేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పించిన బండి రమేష్




నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి): రామాయణాన్ని జనహృద్యంగా రచించిన వాల్మీకి చరితార్థుడని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా కెపిహెచ్బి కాలనీలో గురువారం స్థానిక కాంగ్రెస్ నాయకుడు రంగస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాల్మీకి చిత్రపటానికి రమేష్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రామాయణం ఇతిహాసాల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా రచించిన వాల్మీకి తన పేరును చరిత్రలో లిఖించుకున్నారన్నారు. వాల్మీకి సోదరులను ఈ సందర్భంగా రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సతీష్ రెడ్డి , గొట్టుముక్కల వెంకటేశ్వరరావు , డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ , పొడుగు అప్పారావు , నలినీకాంత్ , ఫణి కుమార్ , తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులను సన్మానించి స్వాగతం పలికిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సూచించారు. సురభి కాలనీ ఎంపిపిఎస్ పాఠశాలలో ఆరుగురు ఉపాధ్యాయులు నూతనంగా బాధ్యతలు తీసుకున్నారు.ఈ సందర్భంగా వారిని కార్పొరేటర్ రాగం స్వగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక పేద ప్రజల పిల్లలు చదువుకు దూరం కావద్దనే సంకల్పంతో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డ్ ఛైర్పర్సన్ రాగం సుజాత యాదవ్ , తానూ సొంత ఖర్చులతో ఎంపిపిఎస్ పాఠశాలను నిర్మాణం చేపట్టామని,ఈ ప్రాంత పేద ప్రజల పిల్లలు బాల బాలికలు విద్యను అభ్యాసించాలని 2016 సంవత్సరంలో అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు.. 2016 సంవత్సరములో 8 మంది విద్యార్థులతో ప్రారంభమైన పాఠశాల ప్రస్తుతం సుమారుగా 450పైచిలుకు విద్యార్థులు విద్యనభ్యాసిస్తున్నారని కార్పొరేటర్ తెలిపారు. తన సొంత ఖర్చులతో ఉపాధ్యాయులకు జీతాలు ఇస్తున్నానని తెలిపారు. ప్రభుత్వం తరుపున ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు మెరుగైన విద్య అందించలేకపోతున్నాము అనే ఆలోచనతో ప్రభుత్వ ఉపాధ్యాయుల కొరకు గత కొన్ని ఏళ్ళుగా ప్రయత్నించామని ఇటీవలే విద్యా కమిషన్ చైర్మన్ ఆకుల మురళి ని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలసి ఉపాధ్యాయులను నియమానించాలని వినతి పత్రం అందజేశానని. వారు సానుకూలంగా స్పందించి పై అధికారులను కోరారు.స్పందించి వెంటనే 24గంటల్లో ఆరుగురు ఉపాధ్యాయులను నియమించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సీఎం రేవంత్ రెడ్డి , విద్యా కమిషన్ ఛైర్పర్సన్ ఆకుల మురళి కి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ సంతోషం వ్యక్తం చేస్తు పేద కుటుంబాలకు చెందిన బాల బాలికల చదువు కొరకు నా వంతు కృషి ఎల్లపుడు ఉంటుందని అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఎంపీపీఎస్ పాఠశాల ఉంటుందని విద్యార్థులు మంచి మార్కులతో పదవ తరగతి పూర్తి చేసుకుని పై చదువులు చదువుతున్నారని అన్నారు. ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు జిల్లా పరిషత్ పాఠశాలలో కలిసినప్పుడు ఆంగ్ల భాషలో ప్రావీణ్యత కనపరుస్తూ మాట్లాడడం గర్వంగా ఉందని అన్నారు. విద్యార్థులు ఉన్నతమైన స్థాయి కి ఎదగాలని ఐఏఎస్, ఐపీఎస్, లాయర్, ఇంజనీర్ అవ్వాలని ఆకాంక్షించారు. హెచ్ ఎం గంగాధర్ మాట్లాడుతూ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ , పెద్ద మనసుతో ఈ ప్రాంత పేద ప్రజల పిల్లలు చదువులకు దూరం కావద్దని తమ సొంత ఖర్చులతో సుమారుగా 50 లక్షల రూపాయలతో పాఠశాలను అందుబాటులోకి తెచ్చినందుకు గర్వపడుతూ ప్రైవేటు పాఠశాలకు దీటుగా విద్యాబోధనలు విద్యార్థులు అభ్యసిస్తున్నారని కార్పొరేటర్ ఎల్లప్పుడూ ముందుండి సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. నూతనంగా విచ్చేసిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. తమ శక్తివంచన లేకుండా విద్యార్థిని విద్యార్థులకు భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుటకై ఉన్నతమైన విద్యాబుద్ధులను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం గంగాధర్ రావు, స్కూల్ మానేజ్మెంట్ కమిటీ ఛైర్మెన్ బస్వరాజ్, వైస్ ఛైర్మెన్ సుమలత, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, అశ్రఫ్, నూతన ఉపాధ్యాయులు పాండురంగ రావు, మౌనిక, మాధవి, విజయ, పూజిత, వనిత, స్థానిక వాసులు సారయ్య గౌడ్, యోగి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ వి రాష్ట్రస్థాయి సమావేశానికి హాజరైన నాయకులు



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్ ) బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు హైదరాబాద్ తెలంగాణ భవనంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి బి ఆర్ఎస్వి రాష్ట్ర ప్రతినిధుల సమావేశంలో దేవరుప్పుల మండల యూత్ బి ఆర్ ఎస్ వి సోషల్ మీడియా నాయకులు భారీ ఎత్తున గురువారం తెలంగాణ భవనంలో హాజరయ్యారు.

# చంద్రయ్య మృతదేహానికి నివాళు లర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ )దేవరుప్పుల మండలంలోని కోలుకొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బోనగిరి యాక స్వామి వారి తండ్రి చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చంద్రయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోని, జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాచర్ల బాబు ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు

# విద్యారంగా సమస్యలు పరిష్కారించాలి

ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ



దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్)దేవరుప్పుల మండలంలో ఉన్న ప్రభుత్వపాఠశాల కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా,జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ మాట్లాడుతూ, మండలంలో ఉన్న రామరాజుపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం సరిగ్గా లేక పోవడం వలన విద్యార్థులకు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఒక్కో సమయంలో బస్సులు రాకపోవడం వలన కళాశాలలకు వెళ్లే విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని, గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో వసతులు సరిగ్గా లేక పోవడం వలన పేద,మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు వేరే గ్రామాలకి వెళ్లి చదువు కుంటున్నారని, గ్రామంలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరం చేయాలని ఎమ్మెల్యేకి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు చందన, స్నేహ, నవ్య, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ అమర్ సింగ్ వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రామాయణన్ని మధుర కావ్యంగా మలిచి మానవ జాతికి సన్మార్గన్ని నిర్దేశించిన మహనీయుడు శ్రీ వాల్మీకి మహర్షి, విరు రామాయణాన్ని రచించడమే కాదు సంస్కృత భాషకు ఆధికవిగా కూడా ప్రసిద్ధి గాంచారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి,కమీషనర్ త్రిలేశ్వర్ రావు,కార్పొరేటర్లు భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి,అనంత్ రెడ్డి,కాడే పోచయ్య,కో ఆప్షన్ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి,బొడిగే కృష్ణ శ్రీధర్ రెడ్డి, యాసారం మహేష్,బండారి రవీందర్,ప్రభకర్ రెడ్డి,మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు డిఈ సాయినాథ్ గౌడ్ రెవిన్యూ శ్రీనివాస్ రెడ్డి,సిబ్బంది,మేడిపల్లి వీర ఆంజనేయ స్వామీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి : రవికుమార్ యాదవ్

నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : బీజేపీ సభ్యత్వ నమోదు లక్ష్యాన్నిప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి రవికుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. చందానగర్ పీజేఆర్ స్టేడియంలో బీజేవైఎం నాయకులు ఫిరంగి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారతీయ జనతా పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గ ముఖ్య నాయకులు విధిగా 500 వందలకు మించకుండా సభ్యత్వ నమోదు చేపట్టాలని,రాష్ట్రంలోనే శేర్లింగంపల్లి నియోజకవర్గం నమోదు కార్యక్రమంలో ముందు వరుసలో ఉంచాలని కోరారు. నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి రోజురోజుకీ ఆదరణ పెరిగి స్వచ్ఛందంగా ప్రజలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడానికి ముందుకు వస్తున్నారని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ



జనతా పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని రవి కుమార్ యాదవ్ గారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శాంతి భూషణ్ రెడ్డి, రాజు సుధాకర్ ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి జై భీమ్ యువసేన 50 కేజీల బియ్యం అందజేత



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ )దేవరుప్పుల మండలంలో కడవెండి గ్రామంలో బెజగం నరసింహ ఇటీవల అనారోగ్యంతో మరణించగా. విషయం తెలుసుకున్న జై భీమ్ యువసేన ఆధ్వర్యంలో. ఆ కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేసిన జై భీమ్ యువసేన . ఈ సందర్భంగా మాట్లాడుతూ. కడవెండి గ్రామంలో ఎవరు చనిపోయిన జై భీమ్ యువసేన ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో. శ్రీకాంత్, చింటూ, సందీప్, ప్రదీప్, సురేష్, బన్నీ, సాగర్,సతీష్, హరీష్, రామ్, సందీప్, విజయ్ , తదితరులు పాల్గొన్నారు

# డివిజన్లోని పలు సమస్యలు పరిష్కరించాలని మేయర్ కు వినతి

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 20 డివిజన్లో అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యలపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు 20 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి శ్రీనివాస్ గౌడ్ డివిజన్లోని చెన్నారెడ్డి ఎన్క్లేవ్ అపార్ట్మెంట్ అధ్యక్ష కార్యదర్శులతో పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ అమర్ సింగ్ ను కలిసి డ్రైనేజీ, రోడ్లు, దోమల నివారణ, కుక్కల బెడద వంటి సమస్యలను, పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. కాలనీ లోని సమస్యల వినతిపై మేయర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే డివిజన్లోని సమస్యలను పరిష్కరిస్తాను



హామీ ఇచ్చారు. ఇందులో సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి డివిజన్ వాసులు అపార్ట్మెంట్ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# తమిళ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన పవన్ కల్యాణ్..!




నమస్తే హైదరాబాద్ : తమిళ రాజకీయాలపై ప్రభావం చూపేందుకు జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తి చూపుతున్నారు. సనాతన ధర్మంపై ఇప్పటికే తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్‌ను టార్గెట్ చేసిన పవన్.. తాజాగా అన్నాడీఎంకేకి మద్దతు ప్రకటించారు. అన్నాడీఎంకే ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు. తమిళం, ఇంగ్లిష్‌లో ట్వీట్ చేశారు. %వీ+=%, జయలలిత వారసత్వాన్ని కొనసాగిస్తూ తమిళ ప్రజల బలమైన స్వరంగా నిలవాలని ట్వీట్‌లో పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామితోపాటు పార్టీని వీడిన పన్నీర్ సెల్వానికి కూడా పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. ఇద్దరు కలిసి పోవాలని పరోక్షంగా సూచించారు. తిరుపతి వారాహి సభలో పవన్ కళ్యాణ్ చేసిన కామెంట్స్.. ఇప్పుడు ఎక్కడికో దారితీస్తున్నాయి. దక్షిణాదిలో మొలకెత్తిన సనాతన వాదం.. పవన్ కల్యాణ్ వర్సెస్ ఉదయనిధిగా మారింది. వీళ్లిద్దరి సనాతన వాదన.. రెండు రాష్ట్రాల్లో కొత్త చర్చకు తావిచ్చాయి. ఇక ఇదే సమయంలో డీఎంకే పార్టీకి బద్ధశత్రువైన.. అన్నాడీఎంకే పార్టీని అభినందిస్తూ ఏపీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన ట్వీట్స్ ఇంట్రెస్టింగ్‌గా మారాయి. అన్నాడీఎంకే పార్టీ ఏర్పాటై 53 ఏళ్లు కావొస్తున్న నేపథ్యంలో ఆ పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ సీఎం ఎంజీఆర్, మాజీ ముఖ్యమంత్రి జయలలిత గురించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. మతం%ొ% మన దేశంలో పదేపదే రాజకీయ అస్త్రంగా మారుతోంది. మతం ఆధారిత ఓటుబ్యాంకులే టార్గెట్‌గా రాజకీయ పార్టీలకు సంప్రదాయమైంది. తిరుపతి వారాహి డిక్లరేషన్ సందర్భంగా సనాతన ధర్మం గురించి మాట్లాడిన పవన్.. ఇదే క్రమంలో ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మం గురించి చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారమే రేగాయి. రెండు రాష్ట్రాలకు ఇద్దరూ కొత్తగా కొలువునెక్కిన డిప్యూటీ సీఎంలు. తిరుగులేని పవర్ సెంటర్లు. పొలిటికల్ సత్తాలోనే కాదు.. యూత్ ఫాలోయింగులో కూడా ఒకరికొకరు తీసిపోరు. సినిమా గ్లామర్‌లో ఎవరికివాళ్లే తీసిపోరు. వీళ్లు సైగ చేస్తే చాలు వేలాదిమంది కదలి వస్తారు. కానీ.. రాష్ట్రాలు వేరువేరైనా.. వీళ్లిద్దరి మధ్య ఇప్పుడొక అగాధం ఏర్పడింది. సనాతనం సబ్జెక్టు మీద వీళ్లిచ్చిన విరుద్ధమైన స్టేట్‌మెంట్లే దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఏపీ డిప్యూటీ సీఎంగా పవన్ కల్యాణ్ బాధ్యతలు నిర్వహిస్తూనే హిందూత్వాన్ని గట్టిగా వినిపిస్తున్నారు. మనిషిగా మాత్రం నేను రాజీపడని సనాతన వాదిని.. అని నొక్కి చెప్పిన పవన్.. తనను తాను హిందుత్వ చాంపియన్‌గా ప్రకటించుకున్నారు. అక్కడితోనే ఆగలేదు. సనాతన ధర్మాన్ని అవహేళన చేసే ఏ శక్తినైనా వదిలే ప్రసక్తే లేదు.. సనాతన ధర్మాన్ని ఎవరూ నిర్మూలించలేరు.. ఎవరైనా ప్రయత్నిస్తే వాళ్లే కొట్టుకుపోతారు అంటూ కొందరి పేర్లు కూడా ప్రస్తావించారు. వాళ్లలో కాంగ్రెస్ పార్టీ సుప్రీం రాహుల్‌గాంధీ ఒకరు.. డీఎంకె యువ దళపతి ఉదయనిధి స్టాలిన్ మరొకరు. తను చేసే శబ్దం తమిళనాడు దాకా వినబడాలంటూ తమిళంలోనే ఝలక్ ఇచ్చారు పవన్. ఈ ఒక్క కామెంట్‌తో సనాతన ధర్మంపై ఏపీ, తమిళనాడు ఉప ముఖ్యమంత్రుల మధ్య కోల్డ్ వార్ మొదలైంది. భాషలు వేరైనా, రాష్ట్రాలు వేరైనా.. సనాతన సబ్జెక్ట్ ఇద్దరినీ ఒక్కటిచేసింది. ఇద్దరి మధ్య మంటలు రాజేసింది. గతంలో సనాతన ధర్మాన్ని వైరస్‌తో పోల్చిన ఉదయనిధి స్టాలిన్.. చాలా గ్యాప్ తర్వాత దేశవ్యాప్తంగా మత రాజకీయాల తేనెతుట్టెను కదిపారు. సరిగ్గా ఏడాది కిందట తను హీరోగా చేసి మామన్నన్ సినిమా సక్సెస్ మీట్ సందర్భంగా ఉదయనిధి అన్న మాటలు.. అప్పట్లో ఒక సంచలనం అయ్యాయి. అయితే డీఎంకేలో రైజింగ్‌స్టార్‌గా ఎదుగుతున్న తమ యువ కిశోరాన్ని పవన్ కల్యాణ్ పరోక్షంగా కామెంట్ చేశారని జీర్ణించుకోలేకపోయారు తమిళ అభిమానులు. స్టాలిన్ వ్యాఖ్యల్ని పవన్ వక్రీకరించారని మధురైలో కేసు కూడా పెట్టారు. ఇక తాజాగా పవన్ కల్యాణ్ ఏఐడీఎంకే పార్టీని అభినందనలు తెలుపుతూ ట్వీట్ చేయడం మరోసారి సంచలనంగా మారింది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..